క్లుప్తంగా

రేణుక ఎల్లమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే

స్టేషన్ మహబూబ్‌నగర్: జిల్లా కేంద్రంలోని శ్రీరేణుక ఎల్లమ్మ ఆలయంలో అమ్మవారిని బుధవారం కాంగ్రెస్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. నియోజకవర్గంలోని ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఆయన వెంట పలువురు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన కమిషనర్

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డిని బుధవారం స్థానిక మున్సిపల్ కమిషనర్ డి.ప్రదీప్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకే అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో ఏఎంసీ పవన్‌కుమార్, మేనేజర్ వెంకటేశ్వర రావు, టీపీఓ లక్ష్మీపతి, ఆర్‌ఓ నర్సింహ, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. కాగా మున్సిపాలిటీ పరిధిలో వివిధ పనుల గురించి ఎమ్మెల్యే ఆయనను అడిగారు. త్వరలోనే సమీక్ష ఉంటుందని, అన్ని వివరాలు తెలియజేయాలని ఆదేశించారు.

విద్యాభివృద్ధికి కృషి చేయాలి



గండేడ్: విద్యాభివృద్ధికి కృషి చేయాలని సీఎంఓ , జీసీడీఓ బాలుయాదవ్ పేర్కొన్నారు. బుధవారం వెన్నాచేడ్ మోడల్ స్కూల్ బాలికల వసతి గృహాన్ని పరిశీలించారు. వసతులు, నెలకొన్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. అన్ని రికార్డులు పరిశీలించారు. ఏఎంఓ శ్రీనివాస్, ఎంఈఓ వెంకటయ్య, జీహెచ్‌ఎం కృష్ణవేణి పవార్, ఎస్‌ఓ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

షట్టర్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి



అడ్డాకుల: కందూర్ స్టేజీ వద్ద పెద్దవాగులో నిర్మిస్తున్న చెక్‌డ్యాం వద్ద షట్టర్‌ను ఏర్పాటు చేయాలని గుడిబండ రైతులు విజ్ఞప్తి చేశారు. చెక్‌డ్యాం నిర్మాణ పనుల వద్దకు బుధవారం వెళ్లి కాంట్రాక్టర్‌తో మాట్లాడారు. చెక్‌డ్యాం కింద నుంచి గుడిబండ చెరువుకు నీళ్లు వెళ్లడానికి గతంలోనే కాలువ ఉందని, ఇప్పుడు ప్రత్యేకంగా ఓ షట్టర్‌ను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇదిలా ఉండగా నీటిపారుదలశాఖ అధికారుల పరిశీలన తర్వాత చెక్‌డ్యాం వద్ద షట్టర్ ఏర్పాటుపై నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిసింది.


రోడ్లపైనే ధాన్యం నూర్పిడి

ప్రమాదాల బారిన పడుతున్న వాహనదారులు



నవాబుపేట: మండలంలోని పలు గ్రామాల్లో రైతులు రోడ్లపైనే పంటల నూర్పిడి చేపడుతున్నారు. దీంతో ఇవి ప్రమాదాలకు నెలవులుగా మారుతున్నాయి. సీజన్ రావటంతో గ్రామాల్లో ప్రధాన రోడ్లన్నీ నూర్పిళ్లతో నిండిపోతున్నాయని.. ఇబ్బందులు పడుతున్నామని ప్రయాణికులు, వాహనదారులు చెబుతున్నారు. ప్రధానంగా నవాబుపేట, మహబూబ్‌నగర్ రోడ్డులో నూర్పిళ్లు ఎక్కువగా ఉంటున్నాయి. దీనికి తోడు రాత్రి వేళల్లోనూ రోడ్లపై ధాన్యం కుప్పలను అలాగే ఉంచి నల్లని కవర్లు కప్పుతుండడంతో.. వాహన దారులు సరిగా గుర్తించలేక పోతున్నారు. నవాబుపేట, కామారం, పోమాల్, కొండాపూర్, గురుకుంట రోడ్లలో పరిస్థితి దారుణంగా కనిపిస్తోంది. తాజాగా కొండాపూర్ రోడ్డులో మంగళవారం రాత్రి వెంకటేశ్వరతండాకు చెందిన లక్ష్మణ్ నాయక్ తన భార్యతో కలిసి బైక్‌పై వస్తుండగా ధాన్యం కుప్పకు తగిలి కిందపడ్డాడు. ఈ నేపథ్యంలో సంబంధిత అధికారులు రోడ్లపై నూర్పిళ్లను నియంత్రించి ప్రయాణికులకు ఇబ్బందులు తొలగించాలని కోరుతున్నారు.

పొంచి ఉన్న ప్రమాదం



చిన్నచింతకుంట: అమ్మపురం, కురుమూర్తి ఆలయ మధ్యలో దేవరకద్ర, ఆత్మకూర్ రహదారికి పక్కన విద్యుత్ స్తంభం పగిలిపోయి ప్రమాదకరంగా మారింది. సంభం ఎప్పుడు కూలి పడుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. దీంతో వాహనదారులు, జాతరకు వెళ్లే భక్తులు ఆందోళన చెందుతున్నారు. విద్యుత్ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని.. పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు.

బడుగుల ఆశాజ్యోతి అంబేడ్కర్



జిల్లాకేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో..



జిల్లాకేంద్రంలో నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి తదితరులు



నివాళి అర్పిస్తున్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్



దేవరకద్రలో..



కోయిల్‌కొండలో..

సాక్షినెట్‌వర్క్: భారత రాజ్యాంగ నిర్మాత డా.బాబా సాహెబ్ అంబేడ్కర్ వర్ధంతి సందర్భంగా బుధవారం జిల్లా వ్యాప్తంగా వివిధ పార్టీల నాయకులు, ప్రజలు తదితరులు ఆయనకు నివాళి అర్పించారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బీఆర్ అంబేడ్కర్ అని కాంగ్రెస్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలో బుధవారం అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ కార్యాలయంలో ఆవరణలోనూ కార్యక్రమం నిర్వహించారు. టీపీసీసీ ఉపాధ్యక్షులు ఒబేదుల్లా కొత్వాల్, నాయకులు వినోద్‌కుమార్, చంద్రకుమార్‌గౌడ్, జహీర్ అఖ్తర్, సీజే బెనహర్, బెక్కరి అనిత, రాధాఅమర్ పాల్గొన్నారు.

జిల్లా కేంద్రంలోని బస్టాండ్ వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి మాజీ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్‌తో పాటు బీఆర్ఎస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

బీజేపీ జిల్లా అధ్యక్షుడు వీర బ్రహ్మచారి ఆధ్వర్యంలో నాయకులు బుధవారం జిల్లా కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తాలో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

బొక్కలోనిపల్లిలో శివారులోని కార్యాలయంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మల్లు నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో నివాళి అర్పించారు.

కేవీపీఎస్ మహబూబ్‌నగర్ పట్టణ కార్యదర్శి ఆది విష్ణువర్ధన్ తదితరులు పాతపాలమూరులోని జై భీమ్ చౌరస్తాలో గల అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అదే విధంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కావలి కృష్ణయ్య ఆధ్వర్యంలో, మాలల చైతన్య సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు మూలె కేశవులు, మాల మహానాడు ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కానుగడ్డ యాదయ్యల ఆధ్వర్యంలోనూ కార్యక్రమాలు నిర్వహించారు.

దేవరకద్రలో మాజీ మార్కెట్ చైర్మన్ ఆంజనేయులు, మాజీ ఎంపీటీసీ వెంకట్రాములు, అంబేడ్కర్ యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. జెడ్పీవైస్‌చైర్మన్ కోడ్గల్ యాదయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు జంగయ్యమాదిగ, కరాటే శ్రీను, డి.కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

రాజాపూర్ మండల పరిధిలో చొక్కంపేట్, రాయపల్లి తదితర గ్రామాల్లో నివాళి అర్పించారు.

మిడ్జిల్‌లో ఎంపీపీ సుదర్శన్, నాయకులు గోపాల్, రవీందర్, వెంకటయ్య, దేవయ్య,శ్రీను, బుచ్చయ్య, కేశవ్, తదితరులు పాల్గొన్నారు.

నవాబుపేట మండల పరిధిలో అంబేడ్కర్ యువజన సంఘాల నాయకులు నర్సింహులు, శ్రీనువాస్, రుద్రారం రవి , అశోక్, గోపాల్, వెంకటేష్, సౌజన్య, లక్ష్మమ్మ, నర్సింహ, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

అడ్డాకుల, మూసాపేట మండలా పరిధిలో కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీహరి, డీసీసీ కార్యదర్శి విజయమోహన్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ భీమన్నయాదవ్, సయ్యద్ షఫీ తదితరులు పాల్గొన్నారు.

మహమ్మదాబాద్‌లో మాజీ ఎంపీపీ శాంతీబాయి, టీపీసీసీ ఆర్గనైజింగ్ కార్యదర్శి రాములు, రాంలాల్, రాజేశ్వర్, అనంతయ్యగుప్త, గోపాల్, శ్రీను, రహీం, తదితరులు పాల్గొన్నారు.

గండేడ్‌లోని వివిధ గ్రామాల్లో నివాళి అర్పించారు. వెన్నచేడ్‌లో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఆయా గ్రామాల సర్పంచ్‌లు పుల్లారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, ఎంపీటీసీ రేణుక, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జితేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

హన్వాడ మండలంలో సర్పంచ్ రేవతి, నాగన్న, యాదయ్య, జంబులయ్య, యాదవరెడ్డి, కిరణ్, శ్రీనివాసులు, రాంచంద్రయ్య, వెంకటయ్య, అంజనేయులు, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

కోయిల్‌కొండలో కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో నివాళి అర్పించారు. అధ్యక్షుడు నాగరాజు, నాయకులు రవీందర్, విద్యాసాగర్‌గౌడ్, యాదవ్‌కుమార్, గౌస్, రామస్వామి, విక్రమ్, శ్యాంసుందర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

అలహాబాద్ యూనివర్సిటీ అధ్యాపకులు చంద్రయ్య గోపాణి పాలమూరు యూనివర్సిటీలో పొలిటికల్ సైన్స్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'కులరహిత సమాజం –జాతీయ వాదం అనే అంశంపై నిర్వహించిన సెమినార్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. అంబేడ్కర్ రచించిన రాజ్యాంగం పూర్తి స్థాయిలో అమలు కావడం లేదన్నారు. ప్రిన్సిపాల్ చంద్రకిరణ్, హెచ్‌ఓడీ కుమరస్వామి, అధ్యాపకులు విజయ్‌భాస్కర్, సోమేశ్వర్, కరుణాకర్‌రెడ్డి రవికుమార్, శివలింగం తదితరులు పాల్గొన్నారు.

జిల్లాకేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ కేసీ నర్సింహులు, కమిషనర్ డి.ప్రదీప్‌కుమార్, ఏఎంసీ పవన్‌కుమార్, ఎంఈ బస్వరాజ్, డిప్యూటీ ఈఈ బెంజమిన్, మేనేజర్ వెంకటేశ్వర రావుతో పాటు కార్యాలయ సిబ్బంది అంబేడ్కర్‌కు నివాళి అర్పించారు.



అడ్డాకులలో..



పీయూలో..



జడ్చర్లలో..



వెన్నాచేడ్‌లో రక్తదాన శిబిరం



జిల్లాకేంద్రంలో..



మిడ్జిల్‌లో..



మహమ్మదాబాద్‌లో..



హన్వాడలో..

చర్యలు తీసుకోవాలి


స్టేషన్ మహబూబ్‌నగర్: బాబ్రీ మజీద్ కూల్చివేతలో పాల్గొన్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆల్ పార్టీ ముస్లిం లీడర్స్ కోఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో అధికారికి వినతిపత్రం అందజేశారు. జిల్లా కన్వీనర్ మోసీన్‌ఖాన్, నాయకులు అబ్దుల్ హాదీ, జాకీర్ అడ్వకేట్, బాబర్‌షేక్, తఖీ హుస్సేన్, అహ్మద్‌సనా, సమద్‌ఖాన్, రహీం, షేక్ అబ్దుల్లా, ఇద్రీస్, సాదతుల్లా హుస్సేని తదితరులు ఉన్నారు.

స్కూల్‌యాప్ వినియోగించాలి



మహమ్మదాబాద్: ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని వినియోగించుకోవాలని ఏఎంఓ శ్రీనివాస్ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల శిక్షణా కార్యక్రమంలో ఆయన పాల్గొని పలు సూచనలు, సలహాలు అందించారు. ఎంఈఓ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యా ప్రమాణాల పెరుగుదలపై శిక్షణ



మిడ్జిల్: ప్రభుత్వ పాఠశాలలో విద్యా ప్రమాణాలు పెంచడం కోసం తీసుకోవల్సిన జాగ్రత్తలపై బుధవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో మిడ్జిల్ కాంప్లెక్స్ ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు. ఎంఈఓ మంజులాదేవి, సీఆర్పీ నర్సింహులు, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

బాస్కెట్‌బాల్ పోటీలకు అపెక్స్ విద్యార్థులు



మహబూబ్‌నగర్ క్రీడలు: రంగారెడ్డి జిల్లా కొంపల్లిలో నేటి నుంచి జరిగే రాష్ట్రస్థాయి ఎస్‌జీఎఫ్ అండర్–14 బాస్కెట్‌బాల్ పోటీలకు జిల్లా కేంద్రంలోని అపెక్స్ పాఠశాల విద్యార్థులు పారిజాత, సిరి, యశ్వంత్, వరుణ్ కుమార్‌గౌడ్ ఎంపికయ్యారు. వీరిని బుధవారం పాఠశాలలో డైరెక్టర్ రామారావు, ఏఓ నాగమణి, ప్రధానోపాధ్యాయులు చైతన్యరెడ్డి అభినందించారు. కార్యక్రమంలో పీఈటీలు ఉస్మాన్, ప్రకాశ్ పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణా!

అడ్డాకుల: కొమిరెడ్డిపల్లి శివారులోని పెద్దవాగు నుంచి కొందరు మంగళవారం అర్ధరాత్రి అక్రమంగా ఇసుకను మినీ డీసీఎంల ద్వారా భూత్పూర్, మహబూబ్‌నగర్‌లకు తరలించారని.. గ్రామస్తులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాగా పోలీసులు ఆలస్యంగా వాగు వద్దకు వచ్చారని.. సకాలంలో స్పందిస్తే ఇసుక తరలించే వాహనాలు పట్టుబడేవని రైతులు పేర్కొంటున్నారు.

మొక్కల పెంపకానికి సన్నద్ధం కావాలి...



గండేడ్: గ్రామాల్లో నర్సరీల్లో మొక్కల పెంపకానికి సన్నద్ధం కావాలని ఎంపీడీఓ రూపేందర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం వెన్నాచేడ్ నర్సరీని ఆయన సందర్శించారు. జరుగుతున్న పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. పంచాయతీ కార్యదర్శి ఖలీం, ఏపీఓ హరిశ్చంద్రుడు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ



మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: జిల్లా కేంద్రంలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న పదోతరగతి విద్యార్థులకు గురువారం వాగ్దేవీ జూనియర్ కళాశాల తరఫున స్టడీ మెటీరియల్స్‌ను పంపిణీ చేశారు. కళాశాల కరస్పాండెంట్ వెంకట్‌రెడ్డి తమ మెటీరియల్‌తో విద్యార్థులు మంచి ఫలితాలు సాధిస్తున్నారని పేర్కొన్నారు.

ఉచిత కుట్టుమిషన్ శిక్షణ ప్రారంభం



కోయిల్‌కొండ: గార్లపహాడ్‌లో యునైటెడ్ వే అనే స్వచ్ఛంద సంస్థ ద్వారా కుట్టుమిషన్ శిక్షణ ఇవ్వనున్నట్లు నిర్వాహకులు రవీందర్‌రెడ్డి, అరుణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. సర్పంచ్ ఆంజనేయులు, ఎంపీటీసీ విజయలక్ష్మి, సత్యారెడ్డి, మండల బీజేపీ నాయకుడు వెంకట్రామిరెడ్డి తదితరులు పాల్గొని శిక్షణను ప్రారంభించారు. సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కార్యకర్తకు ఓదార్పు

హన్వాడ: బుద్దారం బీఆర్ఎస్ కార్యకర్త మహేష్‌గౌడ్‌కు మాతృవియోగం కలగడంతో విషయం తెలుసుకున్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ బుధవారం అతడి ఇంటికి వెళ్లి ఓదార్చారు. అంత్యక్రియల్లోనూ పాల్గొన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు కరుణాకర్‌గౌడ్, స్థానిక నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

ఆలయ ముఖద్వారం ప్రారంభం



మరికల్: మండలంలోని తీలేర్‌లో వెలసిన శ్రీరేణుక ఎల్లమ్మ, శివాలయాలకు సంబంధించిన ముఖద్వారం బుధవారం కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్‌కుమార్‌రెడ్డి పూజలు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాజీ సర్పంచ్‌లు వెంకారెడ్డి, వజ్రమ్మ, మాజీ ఎమ్మెల్యే వీరారెడ్డి జ్ఞాపకర్థంగా రూ. 10 లక్షల నిధులతో తీలేర్‌స్టేజీ వద్ద దేవాతమూర్తుల ముఖద్వారం నిర్మించినట్లు తెలిపారు. అంతకు ముందు ముఖద్వారానికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామస్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ వజ్రమ్మ, తిమ్మారెడ్డి, శ్రీనివాసులు, రాంచంద్రయ్య, కుర్మయ్య, బాల్‌రాజ్, రవి పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు లిటిల్ స్కాలర్స్ విద్యార్థి




మహబూబ్‌నగర్ క్రీడలు: జడ్చర్ల పట్టణంలో ఈనెల 8 నుంచి ప్రారంభంకానున్న రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్–17 ఫుట్‌బాల్ టోర్నీకి జిల్లా కేంద్రంలోని లిటిల్ స్కాలర్స్ పాఠశాల విద్యార్థి ఎండి.ఖాజా మొయినుద్దీన్ ఎంపికయ్యాడు. ఈ మేరకు విద్యార్థిని పాఠశాల కరస్పాండెంట్ జలజం అరుంధతిరాయ్, ప్రిన్సిపాల్ రవీందర్ అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభచాటాలని కోరారు. కార్యక్రమంలో పీఈటీలు వినోద్‌కుమార్, అరుణ్, వెంకట్, నాసర్, బాలు పాల్గొన్నారు.

మార్మోగిన అయ్యప్ప నామస్మరణ



మహమ్మదాబాద్‌లో పూజలో పాల్గొన్న భక్తులు



అమ్మపూర్‌లో..

మహమ్మదాబాద్: అయ్యప్ప జన్మనక్షత్రాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని కాంతిమల శిఖరంపై ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం ఉదయం 4గంటల సమీపంలో అయ్యప్ప జన్మనక్షత్రమైన ఉత్తరానక్షత్రం కావడంతో శుభపరిణామంగా భావించిన భక్తులు స్వామివారి అభిషేకం, శతనామావళి, అష్టోత్తర నామావళి పూజలు నిర్వహించారు. గురుస్వాములు రాజు, లక్ష్మీకాంత్, గోపాల్, బాల్‌రాజ్‌ల ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. గండేడ్, మహమ్మదాబాద్ మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు జితేందర్‌రెడ్డి, కేఎం నారాయణ, విష్ణువర్ధన్‌రెడ్డి, నర్సింహారావు, శ్రీనివాస్‌రెడ్డి, పుల్లారెడ్డి, మాజీ వైస్‌ఎంపీపీ రాధారెడ్డి ఆయా గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

నవాబుపేట: అమ్మపూర్ గ్రామంలో అయ్యప్ప నామస్మరణ మార్మోగింది. బుధవారం సుదర్శన్ గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన పడిపూజ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సీఎంగా రేవంత్‌రెడ్డిని ప్రకటించడంపై హర్షం



కోయిల్‌కొండ: రాష్ట్ర ముఖ్యమంత్రిగా టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని ఏఐసీసీ ప్రకటించడంపై మండల కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం మండల కేంద్రంలోని వివేకానందచౌరస్తాలో టపాసులు కాల్చారు. రవీందర్, విద్యాసాగర్, యాదవ్‌కుమార్, రామునాయక్, జగన్, గౌస్, రామస్వామి, నాగరాజు, మనోజ్, విక్రమ్, శ్యాంసుందర్ పాల్గొన్నారు.

మహమ్మదాబాద్: రేవంత్‌రెడ్డి సీఎం కానుండడంతో మండలవ్యాప్తంగా నాయకులు సంబరాలు చేసుకున్నారు. పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి సైతం మంత్రిగా బాధ్యతలు చేపట్టాలని ప్రత్యేక పూజలు చేశారు.

సమస్యలు పరిష్కరించాలి

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్ : రాష్ట్రంలో నూతనంగా కొలువుదీరనున్న ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని టీపీఆర్టీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మరికంటి బాల్‌రాజ్, విజయభూషణ్‌లు ఒక ప్రకటనలో కోరారు. సీపీఎస్ విధానం రద్దు, పోస్టుల భర్తీ, జాబ్‌క్యాలెండర్, పదోన్నతులు వంటి వాటిపై దృష్టి పెట్టాలని అన్నారు.